భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 39.0
కనిష్ఠం : 28.0

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
గురువారం 6 జూన్ 2024





ఏబీఎన్-ఆంధ్రజ్యోతి

'ఎవరు గెలిచినా మీదే గెలుపు'

లక్కీడ్రా విజేతలకు బహుమతులు 7

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం

అందరికీ ధన్యవాదాలు : కలెక్టర్ సుమిత్ కుమార్



భీమవరం టౌన్, జూన్ 5 : జిల్లాలో ప్రశాంతంగా, విజయ వంతంగా ఎన్నికలు ముగిశాయని ఇందుకు సహ కరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ ధన్యవా దాలను తెలిపారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల ద్వారా పోలైన ఓట్లను భీమవరంలో ఏర్పాటు చేసిన రెండు కౌంటింగ్ కేంద్రాలలో భద్రత నడుమ ఎన్నికల పరిశీలకులు, ఆర్వోలు, రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో లెక్కింపు పూర్తి చేశామన్నారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా కౌంటింగ్ సాగిందన్నారు. సాధారణ ఎన్నికల ప్రక్రియకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా జాయింటు కలెక్టరు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగు అధికారి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఆచంట, నరసాపురం, భీమవరం, తణుకు, తాడేపల్లి గూడెం, పాలకొల్లు రిటర్నింగ్ అధికారులు వి.స్వామి నాయుడు, అచ్యుత అంబరీష్, కె.శ్రీనివాసులురాజు, వెంకట రమణ, కె.చెన్నయ్య, శివనారాయణ రెడ్డిలను కలెక్టర్ అభినందించారు.

గొడౌన్లకు తరలిన ఈవీఎంలు

భీమవరం టౌన్. జూన్ 5 : ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో ఈవీఎంలు, పోస్టల్ బ్యాలెట్లను బుధవారం గోదాములకు తరలించారు. ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవే క్షణలో కట్టుదిట్టమైన భద్రత నడుమ తరలించారు. గురువారం విష్ణు కాలేజీ నుంచి ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను తరలిస్తారు. నరసాపురం పార్లమెంటరీ నియోజవర్గం పోస్టల్ బ్యాలెట్‌తో సహా అన్ని నియోజక వర్గాల ఈవీఎంలను భీమవరంలోని జిల్లా ఈవీఎం గోదా ముకు తరలించి పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు విని యోగించిన ఈవీఎం మిషన్లను వేర్వేరుగా భద్రపరచడం జరుగుతుంది. జిల్లా గోదాంలో ఈవీఎంలు అమరిక పక్రియ సుమారు నాలుగు రోజులు పడుతుంది. ఈ ప్రక్రియలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు చందన దుర్గాప్రసాద్, జిల్లా ఈవీఎంస్ నోడల్ అధికారి, ఇరిగేషన్ ఇంజనీర్స్ డిప్యూటీ తహసీల్దార్ మర్రాపు సన్యాసిరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





అధినేతలకు అభినందనలు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో విజయం సాధించిన అభ్యర్థులు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని బుధవారం మంగళగిరి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు, గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలుగా గెలిచిన పితాని సత్యనారాయణ, నిమ్మల రామానాయుడు, ఆరిమిల్లి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, కొలుసు పార్థసారథి చంద్రబాబును కలిసినవారిలో ఉన్నారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బుధవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలో విజయం సాధించిన శాసన సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బొమ్మిడి నాయకర్, పత్సమట్ల ధర్మరాజు, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, చిర్రి బాలరాజు, పార్టీ కార్యకర్తలు పవన్ కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.





జిల్లాలో వైసీపీకి దారుణమైన దెబ్బ తగిలింది. ఊహించని రీతిలో వైసీపీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవని పరిస్థితి.. దీంతో అభ్యర్థులతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. ఎంతో చేశాం..ఇలా జరిగిందేమిటంటూ తలలు పట్టుకుంటున్నారు.. ఇంతటి దారుణమైన పరాజయాన్ని ఊహించని ఆ పార్టీ నేతలు అంతర్మథనంలో పడ్డారు..

ఎందుకిలా?

వైసీపీలో అంతర్మథనం

- పరాభవంతో నాయకుల్లో నైరాశ్యం
- పందేలతో కుదేలైన కార్యకర్తలు
- సొంత ప్రయోజనాలు చూసుకున్న నేతలు
- నమ్ముకున్న కేడర్‌ను దూరం పెట్టారు
- అభివృద్ధిని గాలికి వదిలేశారు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో అంతర్మథనం ప్రారంభమైంది. కేడర్ పూర్తిగా నైరాశ్యంలో కూరుకుపోయింది. తమ నియోజకవర్గాల్లో ఓటమిని ఊహించినా సరే రాష్ట్రంలో తమ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పెద్ద ధీమాతో ఉండేవారు. ఫలితాలు అందుకు పూర్తి భిన్నంగా వచ్చాయి. సంక్షేమ పథకాలు అమలు చేశాం. ప్రతి ఒక్కరికీ కావాల్సింది ఇచ్చాం. ఎన్నికల్లో ఆ కృతజ్ఞత చూపిస్తారంటూ వైసీపీ శ్రేణులు ఆశించాయి. జిల్లాలో కొన్ని సీట్లయినా వైసీపీ ఖాతాలో పడతాయని అంచనాలు వేసుకున్నారు. సొంత సర్వేలు నిర్వహించారు. వైసీపీకి చెందిన సంస్థలు కూడా సర్వే చేసి నివేదికలు పంపాయి. జిల్లాలో మూడు స్థానాల్లో గెలుపొందుతామంటూ నమ్మకం పెట్టుకున్నాయి. కానీ అన్ని నియోజకవర్గాల్లోనూ ఊహించని విధంగా తెలుగుదేశం, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు. అన్ని నియెజకవర్గాల్లో అంచనాలకు మించి ఆధిక్యం సాధించారు. ప్రజాగ్రహంలో వైసీపీ అభ్యర్థులు కొట్టుకుపోయారు. ఇంత దారుణమైన ఓటమిని వైసీపీకి చెందిన ఏ కార్యకర్త ఊహించలేదు. ఇదే ఇప్పుడు వైసీపీ శ్రేణులను కుంగదీస్తోంది.

ఎందుకు ఇలా జరిగింది

ఓటమి భారాన్ని తట్టుకోలేకపోతున్న నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు ఆత్మపరిశీలనలో పడ్డారు. ప్రజలకు అవసరమైన పథకాలను అందించినా ఎందుకు ఓడిపోయామా అంటూ మదన పడుతున్నారు. అదికూడా భారీ ఓట్ల తేడాతో ఓడిపోవడం వైసీపీ శ్రేణనులు మరింత కుంగదీస్తోంది. ఐదేళ్లపాటు నియోజకవర్గ నేతలు కేడర్‌ను పట్టించుకోలేదు. కార్యకర్తల కంటే సొంత ప్రయోజనాలకే పెద్దపీట వేశారు. తాడేపల్లిగూడెంలో తొలినుంచీ కేడర్ దూరమైంది. ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేసిన నాయకులు దూరం చేసుకున్నారు. తణుకులోనూ అదే పరిస్థితి. ముఖ్య నాయకులంతా పార్టీకి దూరమయ్యారు. ఆచంటలో అయితే వలంటీర్లు లేకపోతే ఎన్నికలు లేవన్న దుస్థితికి పార్టీ దిగజారిపోయింది. పాలకొల్లులో నియోజకవర్గ ఇన్‌ఛార్జిలను మారుస్తూ అధిష్టానం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేసింది. ఇక భీమవరంలోనూ సొంత పార్టీ నేతపైనా శ్రేణులు కినుక వహించాయి. ఈ సారి ఎన్నికల్లో పనిచేయడానికి ముందుకు రాలేదు. నర్సాపురం నియోజకవర్గంలోనూ కేడర్‌కు ప్రయోజనం లేకుండా పోయింది. ఉండిలోనూ అదే పరిస్థితి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో కేడర్‌ను పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజా ప్రతినిధులంతా తమ సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసుకున్నారు. కేడర్ ఆర్థికంగా దెబ్బతింది. ఒకటి రెండు సామాజిక వర్గాల్లోని కార్యకర్తలే నియోజకవర్గాల్లో ప్రస్తుత ఎన్నికల్లో పనిచేశారు. భీమవరం నియోజకవర్గంలో అది కూడా అంతగా కలిసిరాలేదు. కూటమి అభ్యర్థి అంజిబాబుకే అక్కడ మద్దతు తెలిపారు. దాంతో ఎన్నికల రోజున బూత్‌ల వద్ద వైసీపీ కేడర్ దూరంగా ఉండిపోయింది. మధ్యాహ్నం అయ్యేసరికి ఒక్కరూ కూడా కానరాలేదు. కేడర్‌ను విస్మరించడంతో వైసీపీ తగిన మూల్యం చెల్లించుకుంది. ఎన్నికల రోజున కనీస పోరాట పటిమను కూడా ప్రదర్శించలేకపోయారు.

సొంత ప్రయోజనాలకే పెద్దపీట

వైసీపీ నేతలు నియోజకవర్గాల్లో తమ సొంత ప్రయోజనాలక పెద్దపీట వేసుకున్నారు. కాసులు పోగేసుకున్నారు. కోట్లకు పడగెత్తారు. కనీసం కేడర్‌ను పట్టించుకోలేదు. పదవులు అనుభవించారు. అధికారం తమకు శాశ్వతమన్న వైఖరితో ముందుకు సాగారు. కేడర్‌ను ప్రోత్సహించలేదు. నియోజకవర్గంలో ఎంఎల్ఎలు, మంత్రులే అధికారాలను అనుభవించారు. భీమవరంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. సొంత కేడర్‌కు ప్రయోజనం చేకూర్చలేకపోయారు. నర్సాపురంలోనూ ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేశారు. ముఖ్య నాయకులతో పాటు కేడర్‌పై కేసులు పెట్టారు. ఒకవైపు అవినీతి. మరోవైపు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు అక్కడ చేటు తెచ్చింది. ఇదిలా ఉంటే అభివృద్ధి కూడా జరగలేదు. పాలకొల్లులో వైసీపీ నాయకత్వం మధ్యే పొసగలేదు. ఆచంటలో వైసీపీని నమ్ముకున్న కేడర్‌ను పక్కనపెట్టారు. సొంత వర్గాన్ని అక్కడ తయారు చేసుకున్నారు. ఇది ఎన్నికల్లో కొంపముంచింది. పైగా వైసీపీ నేతలు పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయారు. ఏ వ్యాపారిని వదల్లేదు. అందరి వద్దా కాసులు దండుకున్నారు. ఇవన్నీ ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం చూపాయి. మరోవైపు ప్రభుత్వంపైనా వ్యతిరేకత చోటు చేసుకుంది. అన్నీ కలిపి జిల్లాలో పార్టీ ఘోర ఓటమికి దారితీసింది. కోలుకోలేని దెబ్బతగిలింది.

పందేలతో కోట్లు పోగొట్టుకున్నారు

రాష్ట్రంలో మరోసారి వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందంటూ వైసీపీ కార్యకర్తలు, నాయకులు భారీ మొత్తంలో పందాలు కాశారు. సామాన్య కార్యకర్తలు కూడా పందాలు వేశారు. జిల్లాలో కోట్ల రూపాయలు బెట్టింగ్‌లు జరిగాయి. వైసీపీ ఓటమితో ఆ పార్టీ కార్యకర్తలు పూర్తిగా నష్టపోయారు. వైసీపీని నమ్ముకుని ఇప్పుడు మునిగిపోయామంటూ పార్టీ శ్రేణులు గగ్గోలు పెడుతున్నాయి. తాడేపల్లిగూడెంలో వైసీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ గెలుస్తారంటూ ఓ కార్యకర్త పందెం వేశారు. దానికి 10 రెట్లు ఇస్తామంటూ తెలుగుదేశం నాయకులు పందెం వేశాడు. ఇలా పది రెట్లు వస్తుందంటూ ఆశపడ్డ కార్యకర్తలు కూడా కుదేలయ్యారు. జనంలో ఉన్న వ్యతిరేకతను పసిగట్టలేకపోయారు.

నోటాకు నొక్కారు

జిల్లాలో 9,850 మంది..

అధికంగా తణుకులో 1,722 మంది



భీమవరం టౌన్, జూన్ 6 : సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి భారీ విజయాన్ని అందించ డంలో కీలకపాత్ర పోషించిన ఓటరు నోటాకు కూడా ప్రాధా న్యం ఇచ్చారు. ఈసారి జిల్లా లోని 7 నియోజకవర్గాల్లో పరిశీలిస్తే 9 వేల 850 మంది నోటాకు ఓటు వేశారు. అధికంగా తణుకు నియోజకవ ర్గంలో 1,722 మంది ఓటు వెయ్యగా తక్కువగా పాల కొల్లు నియోజకవర్గంలో 900 మంది ఓటు వేశారు. ఎన్నికల్లో నచ్చిన అభ్యర్థులకు ఓటు వేసేందుకు గుర్తులను కేటాయించారు. ఎవరూ నచ్చకపోతే వారి ఓటు వేసేందుకు నోటాను తీసుకువచ్చారు.

నేటినుంచి 'పది' స్పాట్ వాల్యూయేషన్

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5 : పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన బుధవారం నుంచి 9వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఏలూరు సెయింట్ గ్జేవియర్ హైస్కూలులో ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగు తుందని డీఈవో అబ్రహాం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు మొత్తం 5,795 స్క్రిప్టులు మూల్యాంకన నిమిత్తం వచ్చాయన్నారు. స్పాట్ విధుల నిమిత్తం 292 మంది ఏఈలు, సీఈలు, 55 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియ మించామన్నారు.

వలంటీర్ల మనోవేదన

రాజీనామా చేసిన వాళ్లలో ఆందోళన

వైసీపీ నాయకులపై చిటపటలు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)



వలంటీర్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తీరని ద్రోహం చేసింది. ఎన్నికల ముందు రాజీనామా చేయాలంటూ ఒత్తిడి చేసింది. అలా చేస్తేనే అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ కొనసాగిస్తామని స్పష్టం చేసింది. రాజీనామా చేసిన వారే వలంటీర్ల అంటూ వైసీపీ నాయకులు చెప్పుకొచ్చారు. దాంతో జిల్లాలో చాలామంది వలంటీర్లు రాజీనామా చేశారు. జిల్లా వ్యాప్తంగా 9,200 మంది వలంటీర్లు సేవలందించారు. అందులో 5,160 మంది రాజీనామా చేశారు. ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేశారు. వారే లేకపోతే ఎన్నికలే లేవన్న పరిస్థితిలో వైసీపీ అభ్యర్థులున్నారు. అంటే రాజీనామా చేసిన వలంటీర్లను ఎంతగా ఉపయోగించుకున్నారో అర్థమవుతోంది. కార్యకర్తలను విస్మరించి వలంటీర్ వ్యవస్థను నమ్ముకున్నారు. రెండు నెలలకు రూ. 10 వేలు ఇచ్చారు. తీరా ఇప్పుడు తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. రాజీనామా చేసిన వారిని మళ్లీ తీసుకుంటారా లేదా అని వారంతా మదనపడుతున్నారు. ఎన్నికల ముందు తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రతి వలంటీర్‌కు రూ. 10వేలు ఇస్తామంటూ భరోసా ఇచ్చారు. రాజీనామా చేయకండి అంటూ కోరారు. ఫలితంగా జిల్లాలో 4,040 మంది రాజీనామా చేయలేదు. వారికి ప్రభుత్వమే వేతనం ఇచ్చింది. ఈ నెల వేతనం కూడా చెల్లించింది. రాజీనామా చేసిన వారే నష్టపోయారు. వైసీపీ నేతల మాటవిని రాజీనామా చేశారు. ఇప్పుడు వారిని కూటమి ప్రభుత్వం తీసుకునే అవకాశం లేదు. వైసీపీ నాయకుల మాట విని మోసపోయామంటూ ఇప్పుడు రాజీనామా చేసిన వారు గుబులు చెందుతున్నారు. ఎన్నికల సంఘం విధులకు మాత్రమే దూరంగా ఉండమని చెప్పింది. కోడ్ ఉన్నంత వరకే వర్తింప చేసింది. ఆ తర్వాత యథావిధిగా సేవలను కొనసాగించుకోనున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వలంటీర్లను తప్పుదోవ పట్టించింది. కూటమి వల్లే విధులకు దూరమయ్యారంటూ ప్రకటనలు చేసింది. ఇలా వైసీపీ నేతలు ఒత్తిడితో రాజీనామా చేసిన వారంతా వీధిన పడ్డారు. వైసీపీ నాయకులపై చిటపట లాడుతున్నారు.



ప్రకృతిని కాపాడుకుందాం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా భీమవరం పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో ప్రతీఒక్కరూ మొక్కలు నాటుదామని, ప్రకృతిని కాపాడుకుందామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. -8లో..

అవ్వా,తాతల ఆనందం

పెన్షన్ లబ్ధిదారుల హర్షం..బాబుకి జేజేలు

రూ.7 వేలు కోసం ఎదురు చూపులు




పాలకొల్లు, జూన్ 5 : జాతీయ సాంఘిక సహాయ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు నెల నెలా అందిస్తున్న పెన్షన్‌ను రూ.3 వేల నుంచి 4 వేలకు పెంచడమే కాకుండా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి మూడు వేలు, జూలై నెలలో పెంచిన రూ.4 వేలతో కలిపి రూ.7వేలు అందిస్తామని పాలకొల్లులో ఏప్రిల్ 5వ తేదీన జరిగిన ఎన్నికల ప్రచార సభలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించారు. జూన్ 4వ తేదీన జరిగిన ఓట్ల లెక్కింపులో అనూహ్య విజయాన్ని రాష్ట్ర ప్రజలు టీడీపీకి కట్ట బెట్టారు. దీంతో రాష్ట్ర ప్రజలతో పాటు నెలనెలా పెన్షన్ అందుకునే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాబుకి జేజేలు పలుకుతున్నారు. నిత్యావసరాలు పెరిగిపోయిన పరిస్థితుల్లో పెన్షన్ సొమ్ము రూ.4 వేలు చేయడం చాలా సంతోషమని చంద్రబాబు దేవుడిలా ఆదుకుంటున్నారని వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 2.34 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులున్నారు. ప్రతినెలా ప్రభుత్వం రూ.69 కోట్లు చెల్లిస్తోంది. ఇప్పటివరకు రూ. 3 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఇకపై రూ. 4 వేలు ఇచ్చేందుకు కూటమి హామీ ఇచ్చింది. దివ్యాంగులకు రూ. 6 వేలు ఇవ్వనున్నారు. దీని వల్ల ప్రభుత్వంపై పెన్షన్ కోసం అదనపు భారం పడనుంది.

ఎన్టీఆర్ హయాం నుంచే సంక్షేమం



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించిన 9 నెలల వ్యవధిలోనే భారీ మెజార్టీతో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పేదలను ఆర్థికంగా ఆదుకునే దిశలో రెండు రూపాయల కిలో బియ్యం, పెన్షన్ పథ కాలు వంటివాటిని ప్రారంభించారు. 1995 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో రాష్ట్రంలో వృద్ధాప్య పెన్షన్ పథకం అమలులోకి వచ్చింది. 2002-03 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రణాళికకు బదిలీ చేశారు. 2006 ఏప్రిల్‌లో రూ.75 ఉన్న పెన్షన్‌ను రూ.200 లకు పెంచారు. 2006 నుంచి ఈ పథకం గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) అజమాయిషీలోకి వచ్చింది. అనంతరం అంచెలంచెలుగా పెరుగుతూ ప్రస్తుతం రూ. 3 వేలు పెన్షన్ ఇస్తుండగా దానిని చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే రూ. 4 వేలు ఇస్తామని ప్రకటించారు.

వృద్ధులకు చేదోడు



కూటమి విజయం సాధించడం హర్షణీయం. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నెలలో పెన్షన్ రూ.4 వేలతో పాటూ, ఏప్రిల్, మే, జూన్ నెలల పెంచిన మొత్తాన్ని కలిపి జూలై నెలలో ఇచ్చే రూ.7 వేల కోసం ఎదురుచూస్తున్నాం. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో పెన్షన్ మొత్తం పెంచడం వృద్ధులకు చేదోడుగా నిలవడమే.

- బలుసు కృష్ణ, పెన్షన్ లబ్ధిదారుడు, యలమంచిలి

మధ్యవర్తి మాయం.. పందెంరాయుళ్ల గగ్గోలు

త్వరలో మాధవాయిపాలెం రేవు పాట 7

ఉద్యోగులకిచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం నెరవేర్చాలి

ఎన్జీవోల సంఘ ఉమ్మడి జిల్లా నేతలు

ఉద్యోగులకిచ్చిన హామీలను
కొత్త ప్రభుత్వం నెరవేర్చాలి

▸ ఎన్జీవోల సంఘ ఉమ్మడి జిల్లా నేతలు

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5 : రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి త్వరలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టనున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ ఎన్జీవోల సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ సీహెచ్.శ్రీనివాస్, కార్యదర్శి ఎస్.రామారావు బుధవారం ఓ ప్రకటనలో అభ్యర్థించారు. ఉద్యోగులకు సకాలంలో రావాల్సిన ప్రయోజనాల పట్ల నూతన ప్రభుత్వం శ్రద్ధ వహించాలన్నారు. సీపీఎస్ విధానం విషయంలో కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని, ఉద్యమాల్లో పాల్గొన్న సమయంలో గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జీతాలను పెంచి ప్రతీనెల ఒకటోతేదీనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు సకాలంలో అందేలా పనిచేయాలని సూచించారు. ప్రతీ ఉద్యోగి కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో తమవంతు తోడ్పాటునిచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తారని హామీ ఇస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఇప్పటికే పెండింగ్‌లోవున్న బిల్లులను రాగల మూడునెలల్లో క్లియర్‌చేసి ఉద్యోగుల మనస్సుని చూరగొనేలా కొత్త ప్రభుత్వం పనిచేయాలని కోరారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు, జిల్లాలో కొత్తగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

8న డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5 : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 8న విజయవాడలోని ఎన్జీవో హోంలో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.నరహరి, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యారంగానికి సంబంధించిన సమస్యలు, రాష్ట్రశాఖ ఎన్నికలు, జీవో 117 ఉత్తర్వుల రద్దు, కొత్త ప్రభుత్వానికి నివేదించాల్సిన విద్యారంగ సమస్యలు తదితర అంశాలపై చర్చిస్తామని వివరించారు. జిల్లానుంచి సంఘ రాష్ట్ర కౌన్సిలర్లు, నాయకులు హాజరుకావాలని సూచించారు.

త్వరలో మాధవాయిపాలెం రేవు పాట



గోదావరిలో పంటు

నరసాపురం టౌన్, జూన్ 5: మాధవాయిపాలెం- సఖినేటిపల్లి రేవు పాటను త్వరలో నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ కారణంగా 2024-25 ఆర్థిక సంవత్సరం పాటను నిర్వహించలేదు. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు పాత పాటదారుడికే రేవు నిర్వహణ బాధ్యతను అప్పగించారు. రోజుకు రూ.లక్ష చెల్లించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు తిరిగి పాట నిర్వహించే వరకు అతడే బాధ్య తలను చేపట్టాల్సి ఉంది. ఇంకా పాటదారుడు పెండింగ్ సొమ్ము చెల్లించాల్సి ఉన్నట్టు సమాచారం. కోడ్ ముగియగానే పాట నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీవో రమణారావు తెలిపారు. సంబంధిత ప్రతిపాదనలను జిల్లా సీఈవోకు పంపారు, ప్రారంభ ధరను రూ.2.79 కోట్లుగా నిర్ణయించారు. ఆమోదం రాగానే టెండర్ నోటీస్‌జారీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం



రుద్రాభిషేకం తిలకిస్తున్న భక్తులు

ద్వారకాతిరుమల, జూన్ 5: క్షేత్రపాలకుడైన శివదేవుని ఆలయంలో బుధవారం ఉదయం జరిగిన మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం భక్తులను అలరించింది. లోకకల్యాణార్థం మాస శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని జరిగిన సేవ భక్తులకు కనువిందు చేసింది. ముందుగా ఆలయ పరిసరాలను పుష్పమాలికలు, మామిడితోరణాలతో సుందరీకరించారు. ఆ తరువాత ఆలయ గర్భాలయంలో కొలువైన శివయ్యకు అర్చకులు పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ రుద్రా భిషేకాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు.


యజ్ఞయాగాదులు లోకశాంతి కోసమే..



సుబ్రహ్మణ్యశర్మను సత్కరించిన దృశ్యం

భీమవరంటౌన్, జూన్ 5 : లోకశాంతి కోసం అతిరాత్ర మహా యాగాన్ని నిర్వహించి అందరికీ భగవంతుని ఆశీస్సులు అందించిన యజ్ఞకర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ అని.. ఆధ్యాత్మిక చైతన్యానికి స్ఫూర్తి అని డీఎన్నార్ కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్య కార్యాలయంలో బుధవారం శర్మను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు మాట్లాడుతూ పదకొండు రోజులపాటు నిర్వహించిన అతిరాత్ర మహా యాగంతో ఈ ప్రాంతం సస్యసమలం అయిందన్నారు. మా కళాశాల ఈ యాగానికి పూర్తి సహకారం అందించిందన్నారు. యజ్ఞకర్త శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ యజ్ఞం చేసిన ప్రాంతం ఎప్పుడూ అభివృద్ధిని కోరుకుంటుందన్నారు. అనంతరం శర్మను సత్కరించారు. చెరుకువాడ రంగసాయి, కొత్తపల్లి శివరామరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్ కుమార్, నరహరి శెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



భీమవరంలో మొక్కలు నాటుతున్న అటవీశాఖ అధికారి అబ్దుల్ భారీ, తదితరులు

భీమవరంటౌన్, జూన్ 5 : స్థానిక భారతీయ విద్యా భవన్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఏపీ అటవీ శాఖ అధికారి అబ్దుల్ బారీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. భారతీయ విద్యా భవన్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సౌభాగ్యనగర్, పుంత, కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పర్యావరణం కలుషితం కావడంతో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జూన్ ఐదో తేదీన పర్యావరణం కాపాడడానికి అవగాహన సదస్సులు నిర్వహించి మొక్కలు నాటుతున్నామన్నారు. భారతీయ విద్యాభవన్ విద్యా సంస్థ యాజమాన్యం వంద మొక్కలు ఇవ్వడమే కాకుండా వారి ఉపాధ్యా యులు, విద్యార్థులు మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు, భవన్స్ స్కూల్ సంచాలకులు డాక్టర్ బీవీ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ ఎల్‌వీ రమా దేవితోపాటు హెడ్ మిస్టర్ సీకే షీలా, సంగీత విద్వాంసులు పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో.. వీరవాసరం జడ్పీటీసీపై కేసు

భీమవరం క్రైం, జూన్ 5 : తాను రోడ్డుపై నిలబడి ఉండగా కొందరు అన్యాయంగా దాడి చేసి గాయపర్చారంటూ వీరవాసరానికి చెందిన ఎల్.సాల్మన్‌రాజు వీరవాసరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భీమవరం రూరల్ సీఐ సత్య కిషోర్ తెలిపిన వివరాలివి.. ఈనెల 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఏవిధమైన అనుమతి తీసుకోకుండా వీరవాసరం జడ్పీటీసీ గుండా జయప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో సుమారు 40 మంది పెదపేట రోడ్డులో తన ఇంటి ముందు పెదపేట రోడ్డులో ర్యాలీగా వెళుతున్నాడు. ఇంటి ముందు నిలబడి తనను కాళ్లు, చేతులతో కొట్టినట్టు అతడు ఫిర్యాదు చేయడంతో జయప్రకాష్‌నాయుడు, హేమంత్, సూర్య, సుబ్బు మరికొందరిపై ఎస్సీ, ఎస్టీతో పాటు మరికొన్ని సెక్షన్లు కింద కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. దీనిపై సోషల్ మీడియాలో పలు గ్రూపులలో రకరకాలుగా వదంతులు వ్యాప్తి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి..
'ఎవరు గెలిచినా మీదే గెలుపు' లక్కీ డ్రా విజేతలు

తణుకు, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాస్థాయి ఫలితాలపై 'ఎవరు గెలిచినా మీదే గెలుపు' లక్కీ డ్రా కూపన్ పోటీకి అనూహ్య స్పందన లభించింది. పాఠకులు ఆయా పార్టీలు గెలుపొందే స్థానాలను ముందస్తుగా అంచనా వేసి కూపన్లను పూరించి భారీసంఖ్యలో పంపించారు. వారిలో విజేతలను బుధవారం తాడేపల్లిగూడెం యూనిట్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ హరిబాబు ఆధ్వర్యంలో డ్రా తీశారు. మొదటి బహుమతి విజేతకు రూ.10,000, మరో మూడు ద్వితీయ బహుమతులుగా రూ.5,000 చొప్పున గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలు వీరే..

1. గుడియాకుల శ్రీనివాసరావు
   తడికలపూడి
   మొదటి బహుమతి రూ.10,000
2. మద్దిపాటి సుబ్బారావు,
   చోడవరం, ద్వితీయ బహుమతి రూ.5,000
3. సీహెచ్ అలివేణి
   ఏలూరు, ద్వితీయ బహుమతి రూ.5,000
4. చిటికెల అప్పారావు
   జంగారెడ్డిగూడెం
   ద్వితీయ బహుమతి రూ.5,000



తాడేపల్లిగూడెం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మొదటి బహుమతి లక్కీ డ్రా తీసిన బీఎం హరిబాబు





మూడు ద్వితీయ బహుమతులకు డ్రా తీసిన డెస్క్ ఇన్‌చార్జి బి.శ్రీనివాసరెడ్డి, సర్క్యులేషన్ ఏసీఎం కృష్ణ, అకౌంట్స్ సతీష్





టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో కలసిన ఎమ్మెల్యే నిమ్మల, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే రామరాజు, మాజీ మంత్రి పితాని, కొలుసు పార్థసారథి, మాజీ మంత్రి పీతల సుజాత

కూటమి జోష్..

టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సందడి




ముదినేపల్లిలో సంబరాలు.. యలమంచిలిలో విజయోత్సవ బైక్ ర్యాలీలో టీడీపీ, జనసేన శ్రేణులు



లోకేశ్‌ను కలిసేందుకు వెళుతున్న టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని, తదితరులు




కోరుకొల్లులో కూటమి నాయకుల సంబరాలు.. ఆకివీడు వీరభద్రస్వామి సన్నిధిలో టీడీపీ నాయకులు



లోకేశ్‌ను కలిసిన శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్

క్రైం కార్నర్

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



ప్రవీణ్(ఫైల్)

పెదవేగి, జూన్ 5 : ఎన్నికలు ఓ యువకుడి ఆత్మహత్యకు దారితీసిన ఘటన పెదవేగి మండలంలో జరిగింది. గార్లమడుగు పంచాయతీ సూర్యారావుపేటకు చెందిన యలమంచిలి సూర్యప్రకాశరావు కుమారుడు ప్రవీణ్ (28) బుధవారం ఉదయం ఇంటి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలివి.. ప్రవీణ్ అప్పుల పాలవ్వగా బుధవారం ఉదయం అప్పు ఇచ్చిన వ్యక్తులు ఇంటికి వచ్చి.. సొమ్ముకోసం డిమాండ్ చేసి వెళ్లారు. కొంతసేపటికి ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న తోటలోకి వెళ్లి ఎంతసేపటికీ రాకపోవడంతో తండ్రి తోటలోకి వెళ్ళి చూడగా చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. చుట్టుపక్కలవారి సాయంతో చెట్టునుంచి దించగా అప్పటికే మృతిచెందాడు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ విషయాన్ని టీడీపీ నేతలపైకి నెట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోంది. టీడీపీ నాయకుల వేధింపుల కారణంగానే పార్టీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని తాజా మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మీడియా ముఖంగా చెప్పడం గమనార్హం. ప్రవీణ్ రూ.15లక్షలకుపైగా సొమ్మును సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుపై పందెం కాశాడని, వైసీపీ ఓడిపోవడంతో ఆ సొమ్ము మొత్తం పోయింది. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్థులు చెబుతున్నారు.

భర్త, అత్తలపై వేధింపుల కేసు

ఉండి, జూన్ 5: భర్త, అత్త తరచూ కట్నం కోసం తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ వీరవల్లి దుర్గాభారతి పోలీసులకు బుధవారం రాత్రి ఉండి ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలివి.. ఉండి మండలం వెలివర్రుకు చెందిన వీరవల్లి దుర్గాభారతి తన భర్త గొల్ల, అత్త ఈనెల 4వ తేదీ రాత్రి తనను కొట్టి గాయపరిచారని తాను భీమవరంలో ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. తరచూ తనను భర్తతో పాటు అత్త శారీరకంగా, మానసింగా గాయపరచి వేధిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొట్లాటలో ముగ్గురిపై..

పాలకోడేరు, జూన్ 5: పాతగొడవలు పురస్కరించుకుని కొట్లాట జరిగిన విషయంపై కుముదవల్లి గ్రామానికి చెందిన గోడి థామస్‌సుధాకర్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు తెలిపారు. వివరాలివి.. గ్రామానికి చెందిన గోడి థామస్ సుధాకర్ మంగళవారం కౌంటింగ్ అనంతరం ఇంటికి వెళ్తున్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన లాజరు, పోతురాజు అశోక్, ఈది సోని అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. భీమవరం ఆసుపత్రిలో చేరగా ఆసుపత్రి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బాలికను వేధిస్తున్న యువకుడిపై పోక్సో కేసు

కొయ్యలగూడెం, జూన్ 5: బాలికను వేధిస్తున్న ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలివి.. కొయ్యలగూడెం మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికను దిప్పకాయలపాడుకు చెందిన ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించమని వెంటపడి వేధిస్తున్నాడు. బాలికను ప్రేమించకపోతే చంపుతానని బెదిరించడంపై ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మధ్యవర్తి ఆచూకీ లేక పందెంరాయుళ్ల గగ్గోలు

▸ కోట్లాది రూపాయలకు సమాధానం లేదంటూ ఆందోళన

భీమవరం క్రైం, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములపై పందేలు కాసిన వారిలో విజేతలకు చేదు అనుభవం ఎదురైంది. పందెం కాసిన సొమ్ము ఇప్పటివరకు అందజేయలేదు. మధ్యవర్తి అచూకీ కూడా లేకపోవడంతో పందెం కాసిన వారంతా అతడి కోసం వెతుకుతున్న ఘటన భీమవరంలో నెలకొంది. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మధ్యవర్తిగా ఉన్నారు. అతడి దగ్గరకు తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు తదితర జిల్లాల నుంచి పందేలు కాసేందుకు వచ్చారు. కోట్లాది రూపాయలు పందేలు జరిగినట్టు తెలిసింది. మధ్యవర్తిత్వం వహించినందుకు ఐదు శాతం చెల్లిస్తారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత పందెం గెలుపొందిన వాళ్ళు ఆ మధ్యవర్తి దగ్గరకు వెళ్ళేసరికి సమాచారం లేకుండా పోయిందని వాపోతున్నారు. భీమవరం రెండో పట్టణ పరిధిలో నివాసం ఉంటారని తెలిసి అక్కడకు వెళ్తే బుధవారం ఉదయం వరకు ఉన్నారని, తరువాత నుంచి కనిపించడం లేదంటున్నారు. పందెం కాసినవాళ్ళ సొమ్ములు చెల్లించకపోవడంతో భయపడి ఎక్కడికైనా వెళ్ళిపోయారా..? నగదు తీసుకుని వెళ్ళిపోయారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పందెం సొమ్మును కొందరు తీసుకురాలేదని, మరోవైపున గెలిచిన వాళ్ళ నుంచి ఒత్తిడి కూడా కారణంగా కొందరు భావిస్తున్నారు.

బస్సును ఢీకొట్టిన బైక్.. ఒకరి మృతి



ఉప్పుటేరు వద్ద ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ నాగబాబు

ఆకివీడు, జూన్ 5: ఆర్టీసీ బస్సును ఢీకొని ఒకరు మరణించగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం ఆకివీడు ఉప్పుటేరు సమీపంలోని కాటన్ పార్కు దగ్గర జరిగింది. వివరాలివి.. భీమవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏలూరు నుంచి భీమవరం వెళ్తుండగా తాడినాడ శివారు సున్నంపూడికి చెందిన చిప్పల నాగరాజు(23), చింతా కృష్ణంరాజు ఆకివీడులో పనులు చూసుకొని బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్ళుతుండగా ఉప్పుటేరు సమీపంలో ఆర్టీసీ బస్సును వేగంగా కుడివైపు ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మరణించగా.. కృష్ణంరాజును ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు..

▸ బెలూన్లు ఓపెన్ కావడంతో తప్పిన ప్రమాదం



డివైడర్‌ను ఢీకొని మధ్యలో నిలిచిన కారు

ఉంగుటూరు, జూన్ 5 : జాతీయ రహదారిపై కైకరం వద్ద ఏలూరు నుంచి తాడేపల్లిగూడెం వైపు వస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ మధ్యలో నిలిచింది. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు బంధువులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదం జరిగినట్టు సమాచారం. స్థానికులు తక్షణం స్పందించడంతో కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో అందరూ సురక్షితమని స్థానికులు తెలిపారు.

బోర్డు తిప్పేసిన ప్రైవేట్ బీమా కంపెనీ !

▸ భీమవరంలో బాధితుల గగ్గోలు


భీమవరం క్రైం, జూన్ 5 : భీమవరం పట్టణంలోని ఓ ప్రైవేటు సంస్థ ప్రతినిధుల ఆచూకీ లేకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. తక్కువ సొమ్ముతో ఎక్కువ జీవిత బీమా పొందవచ్చని నమ్మించారు. భీమవరం పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది నమ్మారు. కొందరు నుంచి రూ.15వేలు.. రూ.25వేలు వరకు వసూలు చేశారు. నెల రోజులుగా కార్యాలయం తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చింది. ఫోన్‌లు పనిచేయకపోవడంతో కార్యాలయ వద్దకు వచ్చి వెళ్తున్నారు. సొమ్ము కట్టించుకున్న వారు సమాధానం ఇవ్వకపోతే పోలీసులను ఆశ్రయిస్తామని బాధితులు కొందరు చెప్పారు. ఈ విషయమై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఇద్దరిపై కేసు

భీమడోలు, జూన్ 5 :కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశామని భీమడోలు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలివి.. బుధవారం సాయంత్రం నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామానికి చెందిన బలే సుబ్బరాజు, బలే నరేష్ ఏలూరు పరిసర ప్రాంతాల్లోని చికెన్ సెంటర్ల వద్ద కోళ్ల వ్యర్థాలను సేకరించి కొల్లేరు పరిసర ప్రాంతాల్లో అమ్ముకునేందుకు తీసుకు వెళ్తున్నారు. భీమడోలు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

కైకరంలో చికెన్ దుకాణం, జనసేన జెండా దిమ్మె ధ్వంసం

ఉంగుటూరు, జూన్ 5 : ఉంగుటూరు మండలంలో కౌంటింగ్ ఫలితాలు వెలువడిన కొద్దిగంటల్లో బుధవారం తెల్లవారుజామున కైకరంలోని ఒక చికెన్ దుకాణాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ దుకాణంలోని ఫర్నిచర్‌తో పాటు చికెన్‌ను ఉడక బెట్టే మిషన్, దిమ్మెను ధ్వసం చేశారు. విద్యుత్ మీటర్‌ను ధ్వంసం చేశారు. పక్కనే ఉన్న జనసేన దిమ్మెను పగుల గొట్టారు. ఈ విషయమై చేబ్రోలు పోలీసులు సంఘటనా ప్రాంత దుకాణాన్ని పరిశీలించారు.

కైకరంలో ధ్వంసమైన చికెన్ దుకాణం, జనసేన జెండా దిమ్మె దృశ్యాలు

ముత్యాల హారం అందజేత



పెనుగొండ, జూన్ 5: వడలి గ్రామ దేవత మందాలమ్మ ఆలయ అభివృద్ధిలో భాగంగా తాడేపల్లిగూడెం వాస్తవ్యులు అన్నమనీడి నాగ సుబ్రహ్మణ్యం-అనిత దంపతులు గ్రామ దేవత మందాలమ్మ అమ్మవారికి 355 గ్రాములు వెండి ముత్యాల హారం అందించారు. హారం విలువ రూ.33,500 ఉంటుందని తెలిపారు.

ముగిసిన మాచేనమ్మ జాతర

ఆచంట, జూన్ 5: గత కొన్ని రోజులుగా జరుగుతున్న పెదమల్లం శ్రీ మాచేనమ్మ, పల్లాలమ్మ జాతర బుధవారంతో ముగిసింది. ఆఖరి రోజున గ్రామంలో ఆయా ఇళ్ల వద్ద పొన్నులు నిర్వహించి రాత్రి అమ్మవార్లను పుట్టింటికి పంపడంతో ఉత్సవాలు ముగిశాయి. కొన్ని రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రాము, సిబ్బంది, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చంద్రబాబును కలసిన వలవల బాబ్జి



తాడేపల్లిగూడెం అర్బన్, జూన్ 5: తాడేపల్లిగూడెంలో కూటమి అభ్యర్థి భారీ విజయం సాధించడంతో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి బుధవారం విజయవాడ లో టీడీపీ అధినేత నారా చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు తదితరులు ఉన్నారు.

లోకేశ్ ను కలిసిన ఆరిమిల్లి



తణుకు, జూన్5 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను పార్టీ అధ్యక్షుడు చంద్రబాబును, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యధిక మోజార్టీ సాధించినందుకు అభినందనలు తెలిపారని ఆరిమిల్లి చెప్పారు.

నీట్‌లో తేజస్వినికి 2,160వ ర్యాంకు



పెనుగొండ, జూన్ 5: నీట్ ఫలితాలలో మరో అద్భుత విజయాన్ని మానుకొండ శ్రీనివాసరావు కుమార్తె తేజస్వి సాధించారు. భాష్యంలో 3 నుంచి 10 వరకు విద్యనభ్యసించారు. ఆచంట మండలం పెనుమంచిలికి చెందిన తేజస్వి ఆలిండియా నీట్ ఫలితాలలో 720 మార్కులకు గాను 607 మార్కులతో ఆలిండియా 2160 వ ర్యాంక్ సాధించినట్లు భాష్యం ప్రిన్సిపాల్ వెంకట అప్పారావు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆకివీడు, జూన్ 5: విద్యుత్ మరమ్మతులు కారణంగా గురువారం ఉదయం 9 నుంచి 11 గంటలు వరకూ విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పీర్ అహ్మద్ బుధవారం తెలిపారు. అప్పారావుపేట, గుమ్ములూరు, కోళ్ళపర్రు, తరటావ గ్రామాలకు కరంటు ఉండదన్నారు.

అన్నసమారాధన

ఉండి, జూన్ 5: మహదేవపట్నం ప్రధాన సెంటర్‌లో వున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు, మహిళలు విచ్చేసి ప్రసాదాలను స్వీకరించారు. ఉండి రాజులపేటలో వున్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన ఘనంగా నిర్వహించారు.

కిశోర బాలికలకు అవగాహన



తణుకు, జూన్ 5: పైడిపర్రులో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ప్రమోదిని, సూపర్‌వైజర్ ఎం. అరుణకుమారి ఆధ్వర్యంలో కిశోర బాలకలకు రుతుక్రమం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

మలేరియా నివారణపై ర్యాలీ



గణపవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గణపవరం, జూన్ 5 : ప్రస్తుత సీజన్‌లో జ్వరం బారినపడిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని గణపవరం ప్రభుత్వ వైద్యాధికారులు సీహెచ్‌ఆర్. సంతోష్, కిరణ్మయి కోరారు. ప్రపంచ మలేరియా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం గణపవరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో దోమలు పెరగకుండా చూసుకోవాలని కోరారు. ఎంపీహెచ్‌వో విల్సన్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకరరావు మృతి



పాలకొల్లు అర్బన్, జూన్ 5 : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గంటా ప్రభాకరరావు (60) గుండెపోటుతో బుధవారం మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్ళి మధ్యాహ్నం ఆసుపత్రికి వచ్చి తన ఛాంబర్‌కు వెళ్ళిన కొద్దిసేపటికే గుండెపోటుకు గురి కావడంతో హుటాహుటిన ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్టు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. డాక్టర్ ప్రభాకరరావు చిన్నపిల్లల వైద్యునిగా వైద్య సేవలు అందిస్తుంటారు.

నేడు ప్రత్యేక వైద్య నిపుణుల రాక

పెంటపాడు, జూన్ 5: అలంపురం ట్రస్టు ఆసుపత్రికి గురువారం రాజానగరం జీఎస్ఎల్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు వస్తున్నారని ట్రస్టు చైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు తెలిపారు. ఎముకలు, కీళ్ల, జనరల్ సర్జన్, చర్మవ్యాధులు, ఊపిరితిత్తులు, చెవి, ముక్కు, గొంతు సంబంధించిన వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి అన్ని రకాల రక్తపరీక్షలు, ఈసీజీ, అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు.

దోమలు నివారించాలి

తణుకు, జూన్ 5: మలేరియా వ్యాధి దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని, దాని నివారణకు కృషి చేయాలని సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. మలేరియా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం బ్యాంకు కాలనీ, ఎన్‌జీవో కాలనీ, కొమ్మాయి చెరువు హెల్త్ సెంటర్‌ల వద్ద జరిగిన ఆయన కార్యక్రమాల్లో మాట్లాడారు. డాక్టర్ డానియల్ డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ రాజా నాగభూషణంతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి విజయంతో వెలిసిన కొత్త ఫ్లెక్సీలు

ఉండి, జూన్ 5: కూటమి విజయంతో పలుచోట్ల కొత్త ఫ్లెక్సీలను అభిమానులు, నాయకులు ఏర్పాటు చేశారు. మంగళవారం ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత మండలంలోని పలు ప్రాంతాలలో పసుపు ఫ్లెక్సీలతో మోదీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లతో పాటు కనుమూరు రఘురామకృష్ణరాజు, భూపతిరాజు శ్రీనివాసవర్మలతో కూడిన భారీ ఫ్లెక్సీలను ఉండి ప్రధాన సెంటర్, వెలివర్రు రహదారి, కోలమూరు రహదారి, మహదేవపట్నం, ఆరేడు తదితర చోట్ల వీటిని ఏర్పాటు చేశారు.






ఆకివీడు, భీమవరంలలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు.. ఆచంట వేమవరంలో బాబా ఆలయంలో పూజలు చేసిన టీడీపీ నాయకులు.. భీమవరంలో స్వీట్లు పంపిణీ చేస్తున్న చిరంజీవి యువత నాయకులు

సమష్టి కృషితో కూటమి విజయం

కొనసాగిన విజయోత్సవాలు

పాలకోడేరు, జూన్ 5: తెలుగుదేశం పార్టీ మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకుల సమష్టి కృషి వల్లనే తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిందని మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి రాగూర్‌కోటేశ్వరరాజు, ఉండి నియోజకవర్గ బీసీ టీడీపీ నాయకుడు కామన రాంబాబు అన్నారు. ఉండి నియోజవకర్గంలో టీడీపీ పార్టీ తరపున పోటీ చేసిన కూటమి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణరాజు భారీ విజయం సాధించటం పట్ల మండల టీడీపీ నాయకులు కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రఘురామకృష్ణరాజు ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవటం ఖాయమన్నారు. ఆయన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. గొల్లలకోడేరు టీడీపీ విజయాన్ని కాంక్షిస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో దొంగ కృష్ణ, చేబోలు రామకృష్ణ, వీరవల్లి వెంకటలక్ష్మి, దొంగ భారతి, పసుపులేటి దుర్గ, పిడకల శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ నేతల బేబి, ఇల్లా పండు, అశోక్, పెంటకూటి మాధవ పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ గెలుపు పట్ల హర్షం

ఆకివీడు, జూన్ 5: కూటమి టీడీపీ అభ్యర్థి రఘురామకృష్ణరాజు విజయం సాధించడం పట్ల మండల టీడీపీ అధ్యక్షుడు మోటుపల్లి రామవర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖతతోనే ఘోరంగా ఓడిపోయిందన్నారు. ఆర్ఆర్ఆర్, కూటమి గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

- రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టడమే కాకుండా ఎన్డీఏలో చక్రం తిప్పే స్థాయికి చంద్రబాబును గెలిపించడం మామూలు విషయం కాదని టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, క్లస్టర్ ఇన్‌చార్జి గొంట్లా గణపతి అన్నారు. టీడీపీ కూటమిని అత్యధిక మోజార్టీతో గెలిపించిన సందర్భంగా బుధవారం స్థానిక డైలీ మార్కెట్ దగ్గర కేక్ కట్‌చేశారు.

వీరభద్రుడికి మొక్కు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు

ఆకివీడు, జూన్ 5: ప్రజలు బటన్ నొక్కుడు చూడరని, అభివృద్ధి చూస్తారని ఎన్నికల ఫలితాల్లో రుజువు చేశారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, క్లస్టర్ ఇన్‌చార్జి గొంట్లా గణపతి అన్నారు. కూటమి అఖండ విజయంతో గెలిసినందుకు బుధవారం స్థానిక సాలిపేటలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి వార్డు సభ్యురాలు బత్తుల శ్యామల-రవి, బళ్ల ప్రసాద్ నేతృత్వంలో వారు 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.

కేక్ కట్ చేసిన టీడీపీ నాయకులు

భీమవరం అర్బన్, జూన్ 5: ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ జగన్ తన ఆరాచక పాలనతో హింసా రాజకీయాలు చేయడంతో రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి అన్నారు. దేశంలోను రాష్ట్రంలోను ఎన్డీఏ కూటమి విజయం పట్ల భీమవరం టీడీపీ కార్యాలయంలో పటణ నాయకులు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. భీమవంలో పులపర్తి రామాంజనేయులు కూటమి గెలుపుతో కార్యకర్తలు నాయకులతో నూతన ఉత్సహం నెలకొందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మెరగాని నారాయణమ్మ, కోళ్ళ నాగేశ్వరరావు, మద్దుల రాము, వేంద్ర శ్రీనివాస్, మామిడిశెట్టి ప్రసాద్, గునుపూడి తిరుపాల్, ఎద్దు ఏసుపాదం, మాదాసు కనకదుర్గ పాల్గొన్నారు.

ఉండి-4ఉండి మండలం మహదేవపట్నంలో కూటమి విజయంతో సంబరాలను చేస్తూ కేక్ కట్‌చేస్తున్న కూటమి నాయకులు

ఉండి: మహదేవపట్నంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఆర్ఆర్ఆర్ పేరున భారీ కేక్‌ను కట్‌చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాయకులు ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జు జుత్తుగ నాగరాజు, టీడీపీ ప్రధాన కార్యదర్శి జుత్తుగ శ్రీనివాస్, వేగేశ్న శివరామరాజు, వేగేశ్న రఘురాజు, గాదిరాజు శివవర్మ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు వనిమా శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ గంధం బుజ్జి, కొనగళ్ల నాగేశ్వరరావు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస వర్మకు బీజేపీ నాయకుల అభినందనలు

పాలకొల్లు అర్బన్, జూన్ 5 : నరసాపురం పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన భూపతిరాజు శ్రీనివాస వర్మను పట్టణ బీజేపీ నాయకులు అభినందించారు. బీజేపీ నాయకుడు బోడ సత్య కనకరాజు నివాసం వద్ద నాయకులు శ్రీనివాస వర్మ అభినందన కార్యక్రమం జరిపారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు జక్కంపూడి కుమార్, సీనియర్ నాయకుడు కొల్లి నరసింహమూర్తి, కొణిజేటి గుప్త, కొల్లి కొండ ప్రసాద్, గంగ పవన్ నాయుడు, మల్లిఖార్జున రెడ్డి పాల్గొన్నారు.

పితాని విజయం పట్ల ప్రత్యేక పూజలు

ఆచంట, జూన్ 5: టీడీపీ కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణ విజయం పట్ల ఇంకా అనేక చోట్ల కూటమి నేతలు సంబరాలు నిర్వహిస్తూనే ఉన్నారు. పితాని విజయం పట్ల బుధవారం ఆచంట వేమవరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భోజనాలు పెట్టారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు నెక్కంటి సత్తిబాబు, గుడాల శ్రీను, బొబ్బా చిన గోపాలకృష్ణ, దొంగ నాగార్జున, అందే గంగాధరుడు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన అంతం

భీమవరం టౌన్, జూన్ 5: రాష్ట్రంలో అరాచకపాలనను తరిమి కొట్టేశామని, ప్రజలు కూటమికి బ్రహ్మరథం పట్టారని చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. కూటమి విజయం సాధించడం పట్ల రమేష్ నాయుడు ఆధ్వర్యంలో భీమవరం పట్టణంలో స్వీట్స్ పంపిణీ చేశారు.

విజయోత్సవ ర్యాలీ

యలమంచిలి: ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు హ్యాట్రిక్ విజయం సాధించడంతో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు మండలంలో బుధవారం విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక శ్రీమూల స్థానేశ్వరీ అమ్మవారి ఆలయం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ యలమంచిలి, మేడపాడు, శిరగాలపల్లి, కట్టుపాలెం, ఇలపకుర్రు గ్రామాల మీదుగా దొడ్డిపట్ల వరకూ కొనసాగింది.

చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలభిషేకం

నరసాపురం, టౌన్,జూన్ 5: ఎన్డీఏ కూటమి విజయాన్ని హర్షిస్తూ బుధవారం టీడీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. బస్టాండ్ సెంటర్‌లో వారిద్దరి ఫొటోలకు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, వనిత క్లబ్ సభ్యులు పాలభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో చీకటి రోజులు పోయి మంచి రోజులు రానున్నాయని, రాజధానితో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని డాక్టర్ రాజ్యలక్ష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో పుష్పాల ఉమామహేశ్వరి, స్వర్ణలత, భరణి, తాయారు, చల్లా పద్మావతి, వెంకటరమణ, రాజకుమారి పాల్గొన్నారు.

కూటమి గెలుపుతో రాష్ట్రం అభివృద్ధి

నరసాపురం టౌన్, జూన్ 5: రాష్ట్రంలో కూటమి గెలుపుతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబేడ్కర్ విద్య, ఎస్సీ, ఎస్టీ పథకాలను ఎగ్గొట్టి చరిత్రహీనుడుగా జగన్ నిలిచిపోతారన్నారు. జగన్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందడం వల్లే కూటమికి ఇంతటి భారీ మెజార్టీని అందించారన్నారు.

కూటమి సభ్యుల సంబరాలు

గణపవరం, జూన్ 5: కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో ప్రజలు ఆదరించారని ఇది చారిత్రాత్మక విజయమని టీడీపీ మండల అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, ఉంగుటూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అద్దేపల్లి వాసురాజు అన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో జనసేన కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు విజయం సాధించడంతో బుధవారం మొయ్యేరు గ్రామంలో విజయోత్సవాలు నిర్వహించారు.

తాడేపల్లిగూడెం అర్బన్: కూటమి భారీ విజయంతో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ సెంటర్ వద్ద బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, పద్మనాభుని మురళి, యెరుబండి సతీష్, అంబటి వాసు, మల్లిక్ శివ, జగదీష్ పాల్గొన్నారు.

తణుకు: ఐదేళ్ల దుర్మార్గ పాలనను ప్రజలు అంతం చేశారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసిన బుధవారం రాధాకృష్ణకు అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలు, గజమాలలతో ఘనంగా సత్కరించి, కేక్‌లు కట్ చేసి అభినందలు తెలిపారు. వందసార్లు బటన్ నొక్కానని అభివృద్ధి మరచిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు.

శ్రీనివాసవర్మకు అభినందనలు

పెంటపాడు, జూన్ 5: దేశంలోనూ, రాష్ట్రం లోనూ ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించడం హర్షనీయమని బీజేపీ నాయకులు తనుబుద్ధి భోగేశ్వరరావు, పెదపోలు వీర రాఘవులు అన్నారు. ఎన్డీఏ భారీ విజయం సాధించడంతో బుధవారం నర్సాపురం కూటమి ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మను కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

బీజేపీ విజయోత్సవ సంబరాలు

నరసాపురం టౌన్, జూన్ 5: నరసాపురం ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసవర్మ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బుధవారం ఆపార్టీ శ్రేణులు సంబరాలు చేశారు. పట్టణంలోని స్టీమర్‌రోడ్ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్ కేక్ కేట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దల తరువాత మళ్లీ పార్లమెంట్ పరిధిలో బీజేపీ జెండా ఎగిరిందన్నారు. దీనికి కూటమి పార్టీల సమిష్టి కృషే కారణమన్నారు ఇదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన హామీలన్నంటినీ ఎంపీ అభ్యర్థి నేరవేరుస్తారన్నారు. ఈకార్యక్రమంలో అన్నపూర్ణ, దిలీప్, కాశీ, ఏసు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.






యలమంచిలిలో బాణ సంచా కాలుస్తున్న టీడీపీ నాయకులు.. గణపవరంలో విజయోత్సవం.. బీజేపీ ఎంపీ శ్రీనివాసవర్మను కలిసిన అలంపురం భోగేశ్వరరావు, రాఘవ.. నరసాపురంలో కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు







ఆంధ్రా షుగర్స్ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం.. నరసాపురంలో చిన్నారులకు మొక్కల పంపిణీ.. భీమవరం కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న న్యాయమూర్తులు.. పాలకొల్లులో ట్రీ గార్డులు సిద్ధం చేస్తున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్కలు నాటిన పలు సంస్థలు

నరసాపురం టౌన్, జూన్ 5: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని న్యాయమూర్తి ఆర్.వరలక్ష్మి అన్నారు. బుధవారం కోర్టు ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయమూర్తి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. తడి, పొడి చెత్తలను విభజించి పునరుత్పత్తి చేయడం పెరట్లో మొక్కలకు ఎరువులుగా వాడుకోవచ్చున్నారు. కార్యక్రమంలో దానయ్యనాయుడు, ఆర్‌జి కుమార్, శ్రీహరి, పద్మ, చాముడేశ్వరి, పణికర్ పాల్గొన్నారు.

- శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైబ్రరీ అధికారి కుమారి, సుధీర్ మోహన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. మల్లవరంలంక గ్రామంలో ఎంపీడీవో రమణరావు మొక్కలు నాటారు.

తణుకు: ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని న్యాయమూర్తి ఎస్‌కే సికిందర్ బాషా అన్నారు. న్యాయమూర్తులు చిరంజీవిరావు, పి.సాయిరామ్ తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొండ శ్రీనివాసు, అజయ్‌కుమార్, సత్యనారాయణరాజు, చింతపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నరసాపురం: సంపూర్ణ ఆరోగ్యానికి పర్యావరణ పరిశుభ్రత ఎంతో అవసరమని 7ఆంధ్రా నేవెల్ కమాండర్ రోహిత్‌కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్‌సీసీ, నేవి క్యాడేట్లు బుధవారం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో మొక్కలు నాటారు. చెత్తా, చెదారాన్ని తొలగించారు. వాతావరణంలో కాలుష్యా నివారణకు పచ్చదనం ఎంతో అవసరమన్నారు.

ఆకివీడు: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిదని ఎంఈవో ఎ.రవీంద్ర అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల, ఎంఈవో కార్యాలయ ప్రాంగణంలో ఉపాధ్యాయులు మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు వలన ఆక్సిజన్ రావడంతో ఆరోగ్యంగా జీవించవచ్చునన్నారు. పుట్టినరోజులకు, పెళ్ళి రోజులకు బహుమతులుగా మొక్కలను ఇవ్వాలన్నారు.

భీమవరం క్రైం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) బి.అప్పలస్వామి అన్నారు. బుధవారం భీమవరం 2వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తుల చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) డి.ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ళ వెంకట రమణారావు, ప్రధాన కార్యదర్శి పాకా రమేష్‌బాబు, న్యాయవాదులు ఉండపల్లి రమేష్‌నాయుడు, విల్లింగ్‌స్టన్, అంద్రూస్, జయకుమార్, సుబ్బారావు, వెంకన్న, అంబేద్కర్, జ్యోతి పాల్గొన్నారు.

పాలకొల్లు అర్బన్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక 29వ వార్డులోని జీవీఎస్‌వీఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎంఈవో గుమ్మళ్ళ వీరాస్వామి మొక్కలు నాటారు. హెచ్ఎం ఆర్ భవానీ ప్రసాద్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్: ప్రకృతిని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ సాధ్యం అవుతుందని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి అన్నారు. పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో అవగాహన సదస్సు, ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. నాగమణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. సర్వ శిక్ష అభియాన్ సీఎంవో చంద్రశేఖర్, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు. మొక్కలు నాటి ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో నరహరి శెట్టి కృష్ణ, సర్వ శిక్ష అభియాన్ ఉప సంచాలకులు శ్యామ్ సుందర్ కుమార్, హైస్కూల్ హెచ్ ఎం సుధరాణి, నందమూరి రాజేష్, పి రామ భద్రిరాజు పాల్గొన్నారు.

గణపవరం: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని విశ్రాంత ఉపాధ్యాయులు అల్లూరి గంగరాజు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గణపవరంలోని వెంకయ్యవయ్యేరు ఒడ్డున మొక్కలు నాటారు.

పెంటపాడు: పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి వైఎస్ఆర్ హర్టికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు ఏఎస్ఆర్ హోమియో వైద్య కళాశాల, ఉమర్ అలీషా రూరల్ డవలప్‌మెంట్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యూఎస్‌వీ ప్రసాద్, డాక్టర్ ఎ.నరేష్‌బాబు, డాక్టర్ ఎల్.నారం నాయుడు, డాక్టర్ వెంకట స్వామి, డాక్టర్ ఆనందకుమార్, పుల్లాబాబి పాల్గొన్నారు.

తణుకు: మొక్కలు నాటి పర్యావణాన్ని కాపాడాలని ఆంధ్రా షుగర్స్ అడిషనల్ సెక్రటరీ పీవీఎస్ విశ్వనాథకుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పరిశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటారు. టెక్నికల్ అడ్వయిజర్ గుళ్ళపల్లి రంగారావు, మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ ఎ.సాంబశివరావు, చీఫ్ కెమిస్టు బి.శ్రీనివాసరావు, ఎన్విరాన్మెంట్ విభాగం నుంచి జి.బాబురావు, జి.ధనుంజయ సిబ్బంది పాల్గొన్నారు.

అత్తిలి: పర్యావరణాన్ని కలుషితం కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని మంచిలి ఆరోగ్య హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్ అన్నారు. అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఆర్ డి.శ్రీనివాస్

సార్వా విత్తన దినోత్సవం

పెనుమంట్ర,జూన్ 6 : మార్టేరు ప్రాంతీయ వ్యవసాయపరిశోధనా కేంద్రంలో సార్వా విత్తన దినోత్సవం నిర్వహించారు. సహపరిశోధన సంచాలకుడు డి.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమణరావు, సునీత వివరించారు. రైతులకు ఎంటీయు 1318, స్వర్ణ, ఎంటీయు1217, ఎంటీయు 3626, ఎంటీయు 1310 విత్తనాలను అందించారు. విత్తన అమ్మకాలు 6,7 తేదిల్లో కూడా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

ప్రజా ప్రతినిధిగా సేవలు అందిస్తా: ఎంపీ శ్రీనివాస వర్మ



విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ శ్రీనివాస వర్మ

భీమవరం టౌన్, జూన్ 5: ఇంత వరకు రాజకీయంగా ఒక నాయకు డిగా ప్రజలందరికీ సుపరిచితుడుగా తిరిగాను... ఇప్పుడు పార్లమెంటు సభ్యుడిగా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యాను...రాజకీయ పార్టీ నాయకుడిగా ప్రజలందరికీ ఎలా అందుబాటులో ఉండి సేవలు అందించానో ఇప్పుడు ప్రజాప్రతినిధిగా ప్రజల కోసం వారి ఆశయాలకు పనిచేస్తాను... అని నరసాపురం పార్లమెంటుకు నూతనంగా ఎన్నికైన కూటమి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివా సవర్మ చెప్పారు. పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి గా బుధవారం నాడు జిల్లా బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వర్మ మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్‌లో ప్రతి సమస్యపై అవగాహన ఉందని, ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను అనేకసార్లు ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేస్తూ రాను ఒక సామాన్యుడినేనన్నారు. తన వద్ద కోట్ల రూపాయలు ఆస్తి లేదన్నారు. రాజకీయ వారస త్వం కూడా లేదని చెప్పారు. అయితే విద్యార్థి దశలోనే వారి సమస్యలపై పోరాటం చేశానని 35 ఏళ్ల బీజేపీ ప్రయాణంలో నేటి వరకు అందరూ అందించిన సహకారం మారవలేనని అన్నారు. అటువంటి కృషినే గుర్తించి నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్లమెంట్ కమిటీ తనకు అభ్యరిత్వాన్ని కేటాయించిందన్నారు. వర్మను మార్చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేశారని, ప్రజలు విశ్వసించి గెలిపించారని, ఈ విజయం మీ అందరిదే అని అన్నారు. ప్రతి ఒక్కరూ తనకు ఎంతో మద్దతు ఇచ్చి ఓటు వేశారన్నారు. అందరి మద్దతు వల్ల నరసాపురం పార్లమెంట్‌లో ఎన్నాడు లేని విధంగా2లక్షల76వేల మెజార్టీని అందించడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారాయణ మాట్లాడుతూ అనేక వివాదాల మధ్య పార్లమెంట్ ఎన్నికల్లో శ్రీనివాస వర్మకు అఖండ విజయాన్ని అందించారని చెప్పారు. వర్మకు పార్టీ పట్ల నిబద్ధత ఉందని, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి పేరిచర్ల సుభాష్ వర్మ మాట్లాడుతూ ప్రజలందరూ ఏకపక్షంగా గెలిపించారని, వర్మ నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) మాట్లాడుతూ శ్రీనివాస వర్మ ఒక కార్యకర్తగా మొదలై నాయకుడిగా ఎదిగి పార్లమెంటు సభ్యుడు అయ్యారన్నారు.